అధికారులతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జె.సి వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి పంపే ఫైల్స్‌ను నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. అనంతరం కార్యాలయ బోర్డు లలో తిరుపతి జిల్లాకి బదులు నెల్లూరు జిల్లా పేరును ఏర్పాటు చేయాలని సూచించారు. గూడూరు ను నెల్లూరు జిల్లాలో విలీనం చేయడంతో జె.సి. వెంకటేశ్వర్లు మూడు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.వో వాణి రెడ్డి, గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, గూడూరు పురపాలక కమీషనర్ వెంకటేశ్వర్లు, గూడూరు ఎం.డి.వో మధుసూదన్ రావు,చిల్లకూరు, కోట మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా



మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: నేడు దేశంలో రాజ్యాంగం అమలకు నోచుకోక అవస్థలు పడుతున్నదని ఇలాంటి తరుణంలో మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు తెలిపారు సిపిఐ 101 వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తిరుపతి ఆర్సి రోడ్ లోని పళని థియేటర్ వద్ద గుజరి వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని కుజిరి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బక్షు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుండి నేటి వరకు అనేక నిర్బంధాలను చూసి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన ఘనత ఎర్రజెండాకే దక్కింది అన్నారు దేశంలో జరుగుతున్న కార్పొరేట్ శక్తుల ప్రభావంతో మతోన్మాద చర్యలు పెరిగిపోతున్నాయని అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా కమీషనల్లో భారత రాజ్యాంగ అమలకు నోచుకోక అవస్థలు పడుతుందన్నారు 47 కార్మిక చట్టాలు ఎర్రజెండా సాధిస్తే వాటిని కుదించి నాలుగు లేబర్ స్పోర్ట్స్ గా బిజెపి ప్రభుత్వం తీసుకురావడానికి తీవ్రంగా తప్పుపట్టారు దేశ స్వాతంత్రం కోసం ఆనాడు ప్రజలంతా స్వతంత్ర పోరాటం నిర్వహించిన పద్ధతుల్లోనే రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కూడా మరో స్వతంత్ర పోరాటం చేయాల్సినటువంటి సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు గుర్తు చేశారు. తిరుపతి నగరంలో కుదిరి వ్యాపారులకు మున్సిపల్ అధికారులు పోలీసులు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని వారిపై అసత్య ఆరోపణలతో వారిని మానసిక ఇబ్బందులకు గురిచేయడాన్ని మానుకోవాలని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య రాధాకృష్ణ? నగర కార్యదర్శి జై విశ్వనాథ్ బండి చలపతి ఉదయ్ కుమార్ నగర కార్యవర్గ సభ్యులు కే పద్మా రెడ్డి ఎం శివ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సుబ్బు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు గుజిరి వ్యాపారుల సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి రాము ప్రమీల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఆకర్షణీయంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

పండుగ వాతావరణంలో ఫెస్టివల్ నిర్వహణ

సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2026ను ప్రజలను ఆకర్షించేలా, వినూత్నంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేటలోని టీవీఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఫెస్టివల్ నిర్వహణపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ఈ ఏడాది ఫెస్టివల్‌ను రెండు రోజులపాటు సూళ్లూరుపేట, నెలపట్టు, బీవీ పాలెం, అటకానితిప్ప, ఇరుకం ఐలాండ్, శ్రీ సిటీ, ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధాన వేదిక ఏర్పాటు చేసి, వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. బీవీ పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, హాట్ ఎయిర్ బెలూన్ కార్యక్రమాలు, ఇరుకం ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం కల్పిస్తూ భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ., ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించి గతం కంటే మరింత ఘనంగా విజయవంతం చేస్తామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీటీడీకి భారీ విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

ఆదర్శవంతమైన పింఛన్ల పంపిణీ వ్యవస్థ మన రాష్ట్రంలోనే ఉంది

: నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: .దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నతమైన పింఛన్ల పంపిణీ వ్యవస్థను అమలు చేస్తోంది అని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా. నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలం కె.సి.ఎన్ గుంట గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రికార్డు స్థాయి పింఛన్లుఅర్హతను బట్టి రూ.4,000 నుండి రూ.15,000 వరకు పింఛన్లు అందిస్తున్నామని, గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయల పెంపు కోసం ఐదేళ్లు నిరీక్షించాల్సి వచ్చేదని కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంతోనే పింఛన్లు పెంచి మాట నిలబెట్టుకుందని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నెలా సుమారు రూ.17 కోట్ల మేర పింఛన్ల పంపిణీ జరుగుతోందని వెల్లడించారు పింఛన్లతో పాటు తల్లికి వందనం, స్త్రీశక్తి మరియు ' దీపం ' పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఏజ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ద్వాదశి సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో బుధవారం తెల్లవారుజామున స్వామివారి పుష్కరిణి తీర్థ ముక్కోటి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ ను స్వామి పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుంగనూరు: అన్నమయ్య జిల్లా కలెక్టర్గా నియమితులైన నిశాంత్ కుమార్ బుధవారం రోజున పుంగనూరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి కలెక్టర్‌కి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ పట్టణంలోని పలువురు పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన సమీపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఇండియా సౌత్ జోన్ ఇంటర్ వర్సిటీ బ్యాడ్మింటన్, షటిల్ టోర్నమెంట్ కి కె.ఈ.సి టీమ్స్

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ శిక్షణ శిబిరం తర్వాత జె.ఎన్.టి.యు.ఎ అబ్బాయిలు మరియు అమ్మాయిల బ్యాడ్మింటన్ టీమ్స్ ఆల్ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి బయలుదేరాయి" జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జె.ఎన్.టి.యు.ఎ) జట్లు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల నుండి ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి బయలుదేరాయి, పురుషులు మరియు మహిళల విభాగాలలో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి పురుషుల జట్టు జనవరి 3 న విజయవాడలోని కె.ఎల్. యూనివర్సిటీలో పోటీపడనున్నది, అలాగే మహిళల జట్టు జనవరి 6 న న రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో పోటీపడనుంది. ఈ టోర్నీ దక్షిణ జోన్ నుండిప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుండి జట్లు పాల్గొంటున్నాయి. పోటీకి ఆటగాళ్లను సిద్ధం చేయడానికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపిక ట్రయల్స్ మరియు శిక్షణ శిబిరాన్నినిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డా. బి. సి. నాగరాజ్, వైస్-చైర్మన్, డా. ఎన్. సునీల్ రాజ్, ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్. సుధాకర్ బాబుబీ వైస్-ప్రిన్సిపాల్, డా. ఎస్. బాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఎంపికైన ఆటగాళ్లను అభినందించారు, వారికి శుభాకాంక్షలు తెలిపారు మరియు జట్లు బాగా ప్రదర్శనఇస్తాయని మరియు జె.ఎన్.టి.యు.ఎ కి గుర్తింపు తెస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎస్టీల ఆరోగ్యమే మహాభాగ్యం...

ఉచిత మోగ వైద్య శిబిరం ప్రారంభం....జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.....
ఉచిత మోగ వైద్య శిబిరం లో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్...

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలో మంగళవారం ఉదయం10గంటలకు పూతలపట్టు గ్రామ పంచాయతీలోని గువ్వల కాలనీనందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జరిగిన గిరిజన వికాసం ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా రంగంపేట క్రాస్ గువల కాలనీ నందు ఉచిత మోగా వైద్య శిబిరానీ ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్ కాలనీలోని గిరిజన ఎస్టీ చిన్నపిల్లల తల్లులకు గ్రామంలోని వృద్ధులకు కోడిగుడ్లు పాలు బ్రెడ్డు పౌష్టిక ఆహార పదార్థములు అందజేశారు వీరికి18 సంవత్సరముల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు ఉన్న గిరిజనులందరికి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేయబడును. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక మండల కన్వీనర్ దొరబాబు చౌదరి మాజీ కన్వీనర్ చంద్రమౌళి గుంటూరు మురళి ఎల్వీ లోకేష్ పంచాయతీ సర్పంచ్ మాచలమని అంగన్వాడి టీచర్ భానుమతిఆరోగ్య సిబ్బంది లక్ష్మీనారాయణ ఏఎన్ఎంలు సూపర్వైజర్ నూర్జహాన్ ఆశా వర్కర్లు తదితరులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

'డ్రగ్స్ వద్దు.. భవిష్యత్తు ముద్దు'

శ్రీకాళహస్తిలో ఏఐఎస్ఎఫ్ భారీ ర్యాలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజానికి అత్యంత ప్రమాదకరంగా మారుతున్న మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ శ్రీకాళహస్తి సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు గర్జించారు. "డ్రగ్స్ వాడకం - జీవితం నాశనం" అనే నినాదంతో పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి అభి ఆధ్వర్యంలో జరగ్గా.. తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు ముఖ్య అతిథిగా విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం అనేది కేవలం వ్యక్తిగత సమస్య కాదని, అది దేశ సామాజిక భద్రతకే ముప్పు అని హెచ్చరించారు. స్వార్థపరులైన డ్రగ్స్ మాఫియా యువతను తప్పుదారి పట్టించి, రేపటి తరాన్ని చిమ్మచీకట్లోకి నెట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తులో తాము ఏమి చేస్తున్నామో కూడా తెలియని స్థితిలో యువత ఉండటం దారుణమని... వెంటనే మేల్కొని ఈ వ్యసనానికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రం మొత్తాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి విద్యార్థి ఒక ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ ర్యాలీలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు శివ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చైతు, ముఖేష్, నాయకులు చరణ్, బాబి, ప్రదీప్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల్లో అవగాహన కల్పించారు.

కొత్త ఏడాదిలో శుభాలు కలగాలి

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: పాత జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి కొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నియోజకవర్గ ప్రజలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని అకాంక్షించారు. అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో వర్ధిల్లాలని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలన్నారు. యువత ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి ముక్కంటి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. గడిచిన సంవత్సరంలో ఎన్నో సంస్కరణలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధితో శ్రీకాళహస్తి ప్రగతిని పరుగులు తీయిస్తానని హామీ ఇచ్చారు. అందుకు శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతోపాటు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనపై పుష్కలంగా

ఎర్రచందనం దుంగలు స్వాధీనం: స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాలమేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ కు డిసెంబర్ 30వ తేదీ రాత్రి నాగయ్యగారిపల్లి సమీప అటవీ ప్రాంతం నుండి కారులో తమిళనాడుకు ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు, రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, తిరుపతి-పీలేరు రోడ్డు మార్గంలో నాగయ్య గారి పల్లి సమీపము గల టేకు ప్లాటు వద్ద కాపు కాయుచుండగా డిసెంబర్ 31వ తేదీ ఉదయం 04.00 గంటలకు ఒక అనుమానిత కారు రాగా ఆ కారు నందు కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వెంటనే అప్రమత్తమై వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన రమేష్ సురుతైయన్(35), గోవిందరాజ్ వెళ్ళయన్(37) లను భాకరాపేట అటవీ సిబ్బంది చుట్టుముట్టి పట్టుకొనగా మిగిలిన ముద్దాయిలు పారిపోయారు. మరియు ఒక కారును, 09 (280 కిలోలు) ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర

శుభాకాంక్షలు

సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు 2026 న నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ 2026 నూతన సంవత్సరంలో సుఖశాంతులతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని, మీ వృత్తిలో మీ పనులు మంచిగా జరగాలని మనసారా కోరుతున్నాను తెలియజేస్తున్నాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిక్కచ్చిగా నిర్మోహమాటంగా ఉద్యమాలు చేస్తూ ప్రజల పక్షాన ఉంటామని నూతన సంవత్సరపు సందర్భంగా ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, పట్టణ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజాము నుంచి పింఛను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు కలసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం కావడంతో కొత్త సంవత్సరాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని పింఛన్లు ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. రేణిగుంట మండలంలో 19 పంచాయితీల్లోనూ ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు వేకువజాము నుంచి పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి . పుష్ప నాదం, కాపి రెడ్డి గారి నాదముని రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు నవాబ్, సాగర్, అఫ్రోజ్,ఏలుమైరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య ఆదేశాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పట్టాదారులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారాపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, వీఆర్ఓలు, మండల సర్వేయర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జనవరి 2 నుంచి టీహెచ్‌పీ పట్టాదారు పాస్‌బుక్‌లను జారీ చేయాలని సూచించారు. పాస్‌బుక్‌లను సరైన రసీదు తీసుకుని నేరుగా పట్టాదారులకే అందజేయాలని తెలిపారు. అలాగే మ్యుటేషన్‌లు, పెండింగ్‌లో ఉన్న భూసేవలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు.

విశాలాంధ్ర

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని కలుగుర్తి పాడు గ్రామానికి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సహకారంతో 5లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు ముని బాబు నాయుడు, చిన్నపనేని వెంకటేశ్వర్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు పాసిం కుమార్, చిట్టమూరు మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు సహకారంతో కలుగుర్తిపాడు గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలనే ధ్యేయంతో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సునీల్ కుమార్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో కలుగుర్తిపాడు గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నాణ్యమైన రోడ్డు సౌకర్యం కలగడం పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

కమ్మగుట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతల పట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం లోని కమ్మ గుట్టపల్లి గ్రామంలో వెలసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆల యము నందు మంగళవారం ఉదయం నుండి మూడు రోజులు వరకు ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లు సౌభాగ్యం కల్పిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమారతో విచ్చేసిన ఎమ్మెల్యేని దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే వైకుంఠ ద్వారం గుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ఆలయంలో జరుగుతున్న హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొని, కార్యక్రమానికి విచ్చేసిన పలమనేరు, చిత్తూరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డి, గురజాల జగన్ మోహన్, చూడ చైర్మన్ కటారి హేమలత, టీయన్ టియుసిరాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు మాజీ టిడిపి కన్వీనర్ చంద్రమౌళి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, గంగారపుగోపి, ఇంపిమగిరి నాయుడు ఇంద్రసేనాయుడు, బాబురావు, ఎల్వీ లోకేష్ టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడుస్థానిక నాయకులు వసంత కుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ కార్తీక్ చౌదరి, విద్యాసాగర్ నాయుడు, సోమశేఖర్ నాయుడు ,ఎల్ సుబ్రహ్మణ్యం నాయుడు, నాగేశ్వర్ నాయుడు, ఎల్ మున్సావనాయుడు టీచర్ బాలయ్య నాయుడు, తదితర గ్రామ సభ్యులు గ్రామ కమిటీ నెంబర్లు ఉభయదారులు పాల్గొన్నార.

టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సోదరుడు మండల ప్రధాన కార్యదర్శి వి రాజా సేవా భావంతో అందించి నట్లు తెలిపారు. మండలం లోని ఈటికపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ నాయుడు ప్రమాదంలో గాయపడినట్లు తెలుసుకొని జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్న వెంటనే తన అన్న మండల ప్రధాన కార్యదర్శి విఎం రాజా ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. థామస్ అన్న ఫోన్ ద్వారా వారిని ఉంచడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తంబయ్య మండల ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్ మాజీ ఎంపీటీసీ మాదాసి మోహన్, తంగా వేలు, యువ నాయకుడు పొద్దుటూరు రాజా రఘుబాబు పరంధాం ప్రకాష్ దయానిధి ఏకాంబరం, శేషాద్రి టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ప్రధాన కార్యదర్శి రాజన్

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు, ఒంటరి మహిళ లకు, వికలాంగులకు, డప్పు కళాకారులకు కొండంత భరోసా అందిస్తున్నాయని... వారి అభివృద్ధికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో స్థానిక డైనమిక్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాలు మేరకు కార్వేటి నగరం మండలం అన్నూర్ పంచాయతీ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందించిన మండల ప్రధాన కార్యదర్శి వడంగాడురాజన్, మండల ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి, బూత్ కన్వీనర్ శేషాద్రి, యువ నాయకుడు పొద్దుటూరు రాజా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పది

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల కేంద్రంలోని ఈశ్వరవాక జడ్పీ హైస్కూల్లో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ నేతృత్వంలో బుధవారం కంటి వైద్య శిబిరం జరిగింది.కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కంటి వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు ఎం. కేదార్ కుమార్ ప్రారంభించారు. డాక్టర్ వంజివాక రమేష్, వారి సిబ్బంది పర్యవేక్షణలో ప్రజలకు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఉచితంగా కంప్యూటర్ పరీక్షలు నిర్వహించారు. నేత్ర సమస్యలు ఉన్న వారిని గుర్తించి కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు అవసరమైన వారికి అతి తక్కువ రేటుతో కంటి అద్దాలు, అందరికీ ఉచితంగా కంటి మందులు డ్రాప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. 65 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, వృద్ధులకు, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు చేసి వారికి ఉన్న సమస్యలను తెలియజేశారు. కంటి శుక్లాల ఆపరేషన్లకు 10 మందిని ఎంపిక చేసి ఆపరేషన్ నిమిత్తం నెల్లూరుకు వారు కోరిన రోజున నెల్లూరు వాసన్ ఐ కేర్ సెంటర్‌లో కంటి శుక్లాల ఆపరేషన్ లు నిర్వహిస్తామని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, బి.సంతోష్ కుమార్, ఎం.ధనుంజయ, ఏ.పద్మావతి, ఎన్.సూర్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబు దే

చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: పెన్షన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దేనని చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యార మాపు హేమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు గ్రామ పరిధిలోని కొత్తపాలెం లో సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సీఎం చంద్రబాబు ప్రజల మనలను పొందుతున్నారన్నారు.

గుడిమల్లం యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ బుధవారం దర్శించుకున్నారు. అనంతరం పరశురామేశ్వర స్వామి దేవస్థానం యూట్యూబ్ ఛానల్‌ను బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ సందరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం దేశంలోనే ప్రాచీన శివాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి పొందిందని తెలిపారు. ఇక్కడ ఉన్న శివలింగం ప్రత్యేకత కలిగినదని, దేశ నలుమూలల నుంచి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించేందుకు వస్తుంటారని అన్నారు. ఈ దేవాలయం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇందులో భాగంగా గుడిమల్లం ప్రాంతంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానానికి బోర్డును ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించిందని, వారి సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ క్రమంలోనే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతికి వచ్చే భక్తులు గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి

ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి, ఏర్పేడు తహసీల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రామికులు వంద రోజులు పని పూర్తి చేయాలి

ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ హామీ పథకంలోఈ ఆర్థిక సంవత్సరం పని చేసిన ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసి 30,700 రూపాయలు లబ్ది పొందాలని డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్. పేర్కొన్నారు. మండలంలోని వేదాల శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్ పనులను పథక సంచాలకులు ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్‌గా ఏర్పడి ముగ్గురు వ్యక్తులు శ్రామికులు గడ్డపార పని, ముగ్గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, నలుగురు వ్యక్తులు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టిని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 307 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1842 రూపాయలు, 100 రోజులు కి 30700 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలన్నారు. కమ్యూనిటీ ఆస్తులను సృష్టించడం వల్లన గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందడం వల్లన పట్టణాలకు దీటుగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఉపాధి సిబ్బంది ఫారం పాండ్ లూ త్రవ్వకొనుటకు రైతులను అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ప్రతీ పంచాయతీ లో కనీసము 25 ఫారం పాండ్ లూ త్రవ్వకొనుటకు ప్రాణా లకు సిద్ధం చేయాలని కోరారు. ఎన్.యం. యం.ఎస్ హాజరులో 100 శాతం పారదర్శకత పాటించాలి. ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామి కుల ఫోటోస్‌ని మండల స్థాయి అధికా రులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికా రులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం కలిపించడం జరుగుతుం దన్నారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవల సినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సరిత, అధనపు కార్యక్రమా ధికారులు డి.చంద్రశేఖర్ రాజు, ఏ.దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ భాను శేఖర్‌రావ్ టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్రుడు, మేట్ రాజేష్, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఐరాల ఎస్ఐ జయశ్రీ

విశాలాంధ్ర-పూతలపట్టు: నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఐరాల ఎస్ ఐ జయశ్రీ సూచించారు. ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గోల చేయడం, ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.హై వే రోడ్లు, జంక్షన్లు, పార్కులు, పల్లెల్లో, ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించడం అనుమతించబడదని ఆమె తెలిపారు. హెూటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుండా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్లతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని తెలియజేశారు. శాంతి భద్రతల కోసం అదనపు పోలీసు పహారా నిర్వహిస్తాయని, రాత్రి సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణాన్ని కాపాడటం అందరి బాధ్యతగా నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా, చట్టబద్ధంగా జరుపుకోవాలి ఐరాల ఎస్ఐ జయశ్రీ. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఐరాల ఎస్ఐ జయశ్రీ సూచించారు. ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గోల చేయడం, ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. హై వే రోడ్లు, జంక్షన్లు, పార్కులు, పల్లెల్లో, ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించడం అనుమతించబడదని ఆమె తెలిపారు. హెూటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుండా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్లతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని ఆమె తెలియజేశారు.

హిందువులంతా ఐక్యమత్యంగా ఉండి హిందూ సమాజాన్ని కాపాడుకుందాం

భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం పూతలపట్టు మండలం లోజరిగిన హిందూ మతం సమ్మేళన కార్యక్రమంలో భాగంగా హిందువులం తా ఐక్యమత్యంగా ఉండి హిందూ సమాజాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని గన్నవరం భువనేశ్వరి పీఠం అధినేత హిందూ సమ్మేళన సృష్టికర్త శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి అన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల. పూతలపట్టు. మండల కేంద్రాల్లో ఆర్ఎస్ఎస్. విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామీజీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘం 1925లో ఏర్పడిందని వంద సంవత్సరాలుగా హిందూ ధర్మాన్ని గురించి గ్రామ మండల జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో సభల నిర్వహిస్తూ హిందూ సమాజాన్ని కాపాడుతూ వస్తున్నదని తెలిపారు. దేశ విభజనలు జరిగితే హిందువులపై దాడులు జరుగుతాయని మత ఘర్షణలు జరుగుతాయని ఆనాడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పాడని ఆ మహాత్ముడి మాట వినకుండా స్వార్థ రాజకీయాల కోసం అప్పటి రాజకీయ పార్టీలు దేశాలు విభజన చేయడం వల్లే ప్రస్తుతం దేశ దేశాల్లో మత కలహాలు హిందువులపై దాడులు జరుగుతున్నాయని తెలిపాడు. ప్రస్తుత హిందూ సమాజం బాగుపడాలంటే గ్రామస్థాయి నుండి హిందువులంతా ఒకటవాలన్నారు. నేటి యువత ఒకరు ముద్దు ఇద్దరు హద్దు అనే నినాదాన్ని పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ వివాహం అనంతరం ముగ్గురు పిల్లల్ని కణాలని తెలిపాడు. ఏ దేశంలో ఏ మతస్థుడికి అన్యాయం జరిగిన అందరు ఒకటవతారని. మన హిందువుల పై దాడులు జరిగితే ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపాడు. హిందూ సమాజాన్ని కాపాడడానికి నేటి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చాడు. హిందూ సమ్మేళన సభను విజయవంతం చేసినందుకు నరసింహనాయుడుని స్వామీజీ ప్రసంతించాడు ఈ కార్యక్రమంలో హిందూమత నాయకులు రెడ్డప్ప. త్యాగరాజు, రవీంద్రన్. పూతలపట్టు నరసింహం నాయుడు,శంకర్ నాయుడు భాస్కర్ మండలం లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహించుకోండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: పోలీసులు తెలియజేసే సూచనలు, నిబంధనలు పాటించి సహకరించండి బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం, మద్యం తాగి వాహనాలు నడపడం నిషేధం నూతన సంవత్సర వేడుకల లో శృతి మించితే కఠిన చర్యలు వరదయ్య పాలెం ఎస్సై మల్లికార్జున్ హెచ్చరిక డ్రంకన్ డ్రైవ్ పై అంతటా స్పెషల్ డ్రైవ్అకతాయి/పోకిరి చేష్టలు ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలుంటాయి నూతన సం.లో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచన ఆంగ్ల నూతన సంవత్సరం- 2026 వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదా లకు దూరంగా ఉండాలని ఎస్సై మల్లికార్జున్ యువతకు విజ్ఞప్తి చేశారుఅదేవిధంగా డిసెంబర్ ఈరోజుమండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మద్యం మత్తులో అల్లర్లు, న్యూసెన్స్ చేసే మరియు ఏవైనా గొడవలు ఘర్షణలు ఈవ్ టీజ్ చేయడం లాంటి ఘటనలను నియంత్రించేందుకు నిఘా వేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు రాత్రి 12:00 గంటలోపు ముగించాలి రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయబడతాయి. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు. తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు.ఆంగ్ల నూతన సంవత్సరం 2026 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

ప్రశాంత వాతావరణంలో ముక్కోటి ఏకాదశి: చైర్మన్ కోటసతీష్ యాదవ్

విశాలాంధ్ర-చిల్లకూరు: ముక్కోటిఏకాదశి పండగ విజయ వంతంగా జరగడం పట్ల చైర్మన్ కోట సతీష్ యాదవ్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. తమ్మినపట్నం గ్రామంలో మంగళవారం వేకువజామున వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర వైకుంఠ ద్వారం ద్వారా, గరుడవాహనంపై వేంచేసిన శ్రీ కోదండరామస్వామి భక్తులకు కనువిందుగా దర్శన మిచ్చారు. భక్తులు అదికసంఖ్యలో స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు భక్తులు అందరికీ తీర్థప్రసాదా లను పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. 7 గంటలకు శ్రీ కోదండరామస్వామి వారు గరుడవాహనంపై గ్రామ వీధుల లో మంగళవాయిద్యల నడుమ డప్పులతో, తోలుబొమ్మ లాటలు, కీలుగుర్రాలతో, కోలాటాల నడుమ విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయచైర్మన్ కోట సతీష్ యాదవ్ , ఆలయ కార్యనిర్వహణాధికారి క్రిష్ణ మరియు పాలకమండలి సభ్యులు అన్ని చర్యలను తీసుకున్నారు.

చెత్త రహిత పంచాయతీగా చిలమత్తూరులో స్వచ్ఛత పరిశుభ్రత

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: పరిసరాల పరిశుభ్రత-ప్రతి పౌరుని బాధ్యతతిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు పంచాయతీలో స్వచ్ఛత పరిశుభ్రతలో భాగంగా బుధవారం చిలమత్తూరు (సర్పంచ్) ఎల్లా ప్రవీణ కిషోర్ యుపంచాయతీ సెక్రటరీ లోకేష్ఆధ్వర్యంలో చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిదేందుకు చిలమత్తూరు పంచాయతీలోని వీధులలో ఉన్న పొడి తడి చేతను తొలగించేందుకు పంచాయతీ పారిశుధ్య కార్మికులచే ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా ప్రవీణ కిషోర్ మాట్లాడుతూస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఈ రోజు పరి శుభ్రత మన అందరి బాధ్యత, పరిశుభ్రతే మన ఆరోగ్య పురోగతి, అందరు ఆరోగ్యం గా ఉండాలన్న మంచి వాతావరణం కావాలన్న మన చుట్టూ పరిశుభ్రత పాటించాలి అన్నారు, ప్రతి ఒక్కరు మీ మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు, ఇందులో భాగంగానే చిలమత్తూరు పంచాయతి చెత్త రహిత పంచాయతీగా తీర్చి దిదేందుకు పారిశుధ్య కార్మికులచే పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి వీధులన్నీ శుభ్రపరిచమని పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు,

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న తహసిల్దారు, ఎంపీడీవో

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకను తాసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం మరియు ఎంపీడీవో మహమ్మద్ రఫీ వారి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు ఘనంగా జరుపుకున్నారు ఈ సందరేగా ఒకరికొకరు అభినందనలు తెలుపుతూ వీఆర్వోలు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలకు శాలువా కప్పి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తరువాత నూతన సంవత్సర కేకును కట్ చేసి స్వీట్లు, పండ్లు స్టాఫ్ కి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, వీఆర్వోలు, కంప్యూటర్ సిబ్బందులు, వీఆర్ఏలు పాల్గొన్నారు. అలాగే తాసిల్దార్ మరియు ఎంపీడీవో మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. అందరూ దేవదేవుని కృప వలన నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, దళిత నాయకుడు కేకే రజిని పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోనే డిఎం పురం పంచాయితీ కరవాట కండ్రిగ గ్రామం నుండి కీర్తిశేషులు మచ్చ నలినిదేవి, పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాస్ వృద్ధాశ్రమం నందు ఆమె కుమారులు ఎం.అనిల్ కుమార్, ఎం.సునీల్ కృష్ణ, ఎం.వినోద్ యాదవ్, మేనల్లుడు ఎం.కిషోర్ యాదవ్, అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగినది.

ప్రతి కార్యకర్త పార్టీకి ప్రాణం

కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి

కార్యకర్తలకు అవార్డులతో సన్మానం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగుదేశం పార్టీ అభ్యున్నత కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందని సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బుధవారం తిరుపతి పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల అవార్డులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో అవార్డులు పంపిణీ చేయగా బి.ఎన్. కండ్రిగ మండలానికి సంబంధించి సుమారు 12 మంది కి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం బలోపేతం చేసి కృషి చేసిన కార్యకర్తకు సముచితమైన స్థానం కల్పిస్తూ ప్రతిభ అవార్డులు అందజేయడం హర్షదాయకమన్నారు. అభ్యున్నత కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందన్నారు పార్టీకి బలం బలగం కార్యకర్తలని అన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కార్యకర్తలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యకర్తల పార్టీకి ప్రాణమని సాధారణ కార్యకర్తను కూడా గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు బలంగా తీసుకెళ్లి ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ అవార్డు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్ ప్రత్యేకంగా గౌరవించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే గురజాల

విశాలాంధ్ర-గుడిపాల: గ్రామాల్లో ప్రజలకు స్వర్ణ గ్రామం (గ్రామ సచివాలయం) ద్వారా మరింత నాణ్యమైన, సులభతరమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వర్ణ గ్రామం కార్యాలయాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలనా వ్యవస్థల్లో ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చిందన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, ఈ విధానం ద్వారా ప్రభుత్వ సేవలు సులభంగా ప్రజల వద్దకే చేరుతున్నాయని వివరించారు. ఈ అంశాన్ని గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎనిమిది స్వర్ణ గ్రామం కార్యాలయాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష, తహశీల్దారు శ్రీనివాసులు, ఏఈలు ప్రసాద్ నాయుడు, పవన్, మాజీ జడ్పీటీసీలు బాలాజీ నాయుడు, సునీత, సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, మాజీ ఎంపీపీ నాగరాజు యాదవ్, తెదేపా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ధనసింగ్, హేమాద్రి నాయుడు, హరి, జయదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సురుటుపల్లి ఆలయ పుష్కరిణి పనులు ప్రారంభం

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ పుష్కరిణి పనులు త్వరలోనే ప్రారంభమవుతుందని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ పద్మనాభరాజు చెప్పారు. ఆలయ పుష్కరిణి తవ్వకాలకు సంబంధించి గతంలో ప్రారంభించిన పాత స్థలమా లేదంటే దేవాదాయ శాఖ స్తపతి సూచన మేరకు ఎంపికైన కొత్త స్థలంలోనా దానిపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయిందన్నారు. దీనికి సంబంధించి కొత్త స్థలంలోనే పుష్కరి పనులు ప్రారంభించాలని మంగళవారం జరిగిన పాలకమండలి సమావేశంలోనూ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగిందన్నారు. దీనిపై ఆర్జెసి నుంచి సానుకూలంగా ఉత్తర్వులు రాగానే పుష్కరిని పనులు మొదలవుతుందన్నారు. దాదాపు 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఆలయ పుష్కరిణి పనులు చేయడానికి చెన్నైకి చెందిన దాత ప్రముఖ పారిశ్రామికవేత్త కార్తీక్ ముందుకు వచ్చారన్నారు. ఆలయ పుష్కరిణి పనులు పూర్తయితే సురుటుపల్లి ఆలయాన్ని సందర్శించే భక్తులందరికీ సౌకర్యంగా ఉంటుందన్నారు. దీంతోపాటు మాడ వీధుల గుండా నూతనంగా తయారుచేసిన రథంపై ఉత్సవ మూర్తులను తిప్పడానికి ఉన్న అడ్డంకులు కూడా తొలగిందన్నారు.

పోలీసు సర్కిల్ పరిధిలో రౌడీలు, ఆకతాయిల ఆటలు సాగనివ్వం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పోలీస్ సర్కిల్ పరిధిలో రౌడీలు, ఆకతాయిల ఆటలను సాగనిచ్చేది లేదని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి హెచ్చరించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్న జనవరి ఒకటి నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అయితే ఇందుకు భిన్నంగా మద్యం మత్తులో కానీ, ఆంగ్ల సంవత్సర వేడుకల ముసుగులో గాని రౌడీ చేష్టలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే తాట తీయడానికి కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఇప్పటికే సత్యవేడు ప్రాంతంలో రౌడీయిజంతో చెలరేగిపోయిన కొందరు పై కేసులు నమోద్ చేయగా,మరికొందరిపై హత్యాయత్నం కేసు కూడా నమోదు చేసి గాలింపు చేస్తున్నామన్నారు.దీంతోపాటు గంజాయి కేసులో ఒకరిని అదుపులోకి తీసుకొని మరికొందరి కోసం వెతుకుతున్నామన్నారు.అయితే రౌడీయిజం,రౌడీలపై ఉక్కు పాదం మోపుతున్న కొత్తగా రౌడీయిజం వైపు మొగ్గు చూపుతున్న దాదాపు పది మందిపై గట్టి నిఘా కూడా ఉంచామన్నారు. వైకుంఠ ఏకాదశి బందోబస్తు పూర్తి కాగానే వీరి అరెస్టులు పరంపరంగా కొనసాగుతాయన్నారు.సత్యవేడు పట్టణాన్ని ప్రశాంతగా పెట్టడమే తమ ఉద్దేశ్యమన్నారు. ఈ విషయంలో పోలీసులకు ప్రజల సహకరించడంతోపాటు అవసరమైన సమాచారాన్ని కూడా ఇవ్వాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకలలో శృతి మించితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-చంద్రగిరి: ఆంగ్ల నూతన సంవత్సరం-2026 ను పురస్కరించుకుని వేడుకలు తగిన జాగ్రత్తలు పాటించి సంతోషంగా నిర్వహించుకోవాలని వేడుకలలో శృతి మించితే కఠిన చర్యలు తప్పవని చంద్రగిరి సిఐ సురేష్ కుమార్ పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలో ఆకతాయిలకు, యువతకు మరియు ప్రజలకు సురేష్ కుమార్ హెచ్చరిక తో కూడిన విజ్ఞప్తి చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం, మద్యం తాగి వాహనాలు నడపడం నిషేధమన్నారు. డ్రంకన్ డ్రైవ్ పై విస్తృతంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని అకతాయి, పోకిరి చేష్టలు, ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు. నూతన సంవత్సరంలో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని ఆయన యువతకు సూచన ఇచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరం- 2026 వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి యువతకు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31రాత్రి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. మద్యం, గంజాయి మత్తులో అల్లర్లు, ఇతరులకు ఇబ్బంది కలిగించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిరాదని ఏవైనా గొడవలు ఘర్షణలు, ఈవ్ టీజ్ చేయడం లాంటి ఘటనలను నియంత్రించేందుకు నిఘా వేసామన్నారు. నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దని వారు హెచ్చరించారు. అలాగే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయబడతాయని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని శిక్షించాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంతో పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సరం - 2026 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని చంద్రగిరి పోలీసులమైన తాము కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని రొంపిచెర్ల ఎస్.మధుసూధన్ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గొడవలు, చేయడం, ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.హైవే రోడ్లు, జంక్షన్లు, పల్లెల్లో, ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించడం అనుమతించబడదని తెలిపారు. హోటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుండా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్లతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని తెలియజేశారు.శాంతి భద్రతల కోసం అదనపు పోలీసు పహారా నిర్వహిస్తామని, రాత్రి సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణాన్ని కాపాడటం అందరి బాధ్యతగా నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి అని ఎస్సై మధుసూదన్ అన్నారు.

టిడిపి కార్యకర్త వైద్య ఖర్చులకు సాయం అందించిన రాజంపేట పార్లమెంట్ సెక్రటరీ

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని తొమ్మిదో వార్డ్ ఉబేదాల కాంపౌండ్ కు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సేవలు నిర్వహించుకునే పరిస్థితి లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న టిడిపి యూనిట్ ఇన్చార్జ్ షామీర్ భాష తన సతీమణి అయిన రాజంపేట పార్లమెంట్ సెక్రటరీ పర్వీన్ బుధవారం రోజున ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ మాకు తోచిన విధంగా సాయం అందించడం జరిగిందని ఇంకా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వారి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు వైద్య సేవ నిర్వహించుకుని ఆరోగ్యంగా తిరిగి వచ్చి పార్టీలో చురుకుగా పనిచేయాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నౌ షాద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల బాలాజీ నగర్‌లో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల బాలాజీ నగర్ నందు ఉదయం పెన్షన్ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మరియు లోకల్ నాయకులు పాల్గొని వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది.

కళాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి నెలలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేందుకు కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 10 నుంచి 23వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి గల కళాకారులు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ సాయంత్రం లోపు కార్యాలయ పనివేళల్లో నేరుగా అందజేయవచ్చు. లేదా eo_srikalahasti@gmail.com ఈ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చని ఈవో పేర్కొన్నారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. కళాకారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి సేవలో తరించాలని కోరారు.

భాగవత ప్రవచనాలతో ఆధ్యాత్మిక వాతావరణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఓరుగంటి చెంగయ్య శెట్టి సత్రంలో శుకబ్రహ్మాశ్రమం పీఠాదిపతి విద్యాస్వరూపానంద గిరిస్వామి ఆధ్వర్యంలో అంబరిషోపాఖ్యానం ధార్మిక భాగవ ప్రవచనాలు ఆఖరిరోజు బుధవారం జరిగాయి. శతావధాని ఆముదాల మురళిని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు సత్కరించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అంబరీషోపాఖ్యానం ధార్మిక భాగవత ప్రవచనాలను ఉపన్యాసకులు, కళారత్న, శతావధాని అముదాల మురళి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. దీని వలన మనసు ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నంరెడ్డి, పేట జనార్ధన్. గరికపాటి రమేష్, శశికుమార్, మురారి స్వరూప్, మునికృషా?రెడ్డి, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ సంకీర్తన పాదయాత్రకు స్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇస్కాన్ ఆధ్వర్యంలో అఖిల భారత దేశ పాదయాత్ర రథం భారతదేశంలోని పవిత్ర పుణ్య ప్రదేశాలను చూడుతూ గుజరాత్ లోని ద్వారకా ధామం నుండి ప్రారంభమైన ఇస్కాన్ భక్త ప్రభూపాద సంకీర్తన పాదయాత్ర బుధవారం శ్రీకాళహస్తి పట్నంకు చేరుకునది. హరే కృష్ణ హరే రామ నామాలను ప్రచారం చేయడం, ప్రజల్లో నామ సంకీర్తన పట్ల అవగాహన పెంచడం పాదయాత్ర లక్ష్యాలు. పాదయాత్ర వెంట వచ్చిన సుందర రథంలో బలరామకృష్ణుని విగ్రహాలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపకులు ప్రభుపాద మైనపు విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకాళహస్తి ఇస్కాన్ ఇంచార్జ్ తులసీరామ్ వారి భక్త బృందం వీరికి ఘన స్వాగతం పలికింది. ఇందులో భాగంగా జరిగిన నగర సంకీర్తన, హారతులు అందర్నీ ఆకట్టుకున్నాయి. కాగా ఈ యాత్ర మొదట 1984 నుంచి ప్రారంభమైంది. భారతదేశమంతా సుమారు 6 సార్లు వార్త పూర్తి చేసి ఏడో సారి మరల శ్రీకాళహస్తి మీదుగా వెళ్ళింది. గతంలో 2015లో వీరి యాత్రలో భాగంగా శ్రీకాళహస్తి మీదగా వెళ్ళింది. ప్రతిరోజు మన భగవంతుని నామం పలకడం వల్ల మనలోనే సాత్విక గుణాలు చైతన్యం అవుతాయని.. ఈ సందర్భంగా పాదయాత్ర బాధ్యులు, కార్యక్రమం ఇంచార్జ్ భద్రబలరాం మరియు ఆచార్యులు పేర్కొన్నారు.

పేద జీవితాలకు ఆర్థిక అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేదల జీవితాలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు అండ అని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగంకార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. పట్టణంలోని 18వ వార్డు పరిధిలో ఆయన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50వేల కోట్లకు పైగా పింఛన్లకు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఒక రోజుముందుగానేలబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. పింఛన్ల పంపిణీ సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ షేక మహబూబ్‌బాషా, నాయకులు సయ్యద్ చాంద్‌బాషా, గజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కేవిబీ పురం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిది గా విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటవ తేది నవితంతువులకు, దివ్యాంగులకు, వృద్ధులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకరోజు ముందరే బుధవారం ఏం.ఎ రాజుల కండ్రిగ మరియు కస్తూరి పురం ఎస్టీ కాలనీ పెన్షన్ పంపిణీ అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2025 సంవత్సరం నాటి తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాలను గురించి నాయకులకు ప్రజలకు వివరించడం జరిగింది అనంతరం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి గ్రామ బూత్ ఇంచార్జ్ లకు ఉత్తమ కార్యకర్త అవార్డులు అందించారు ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి,క్లస్టర్ ఇంచార్జ్ మునస్వామి యాదవ్ తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గోపీనాథ్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి లక్ష్మీపతి రాజు, కళత్తూరు మాజీ సర్పంచ్ రజిత గోవర్ధన్ యాదవ్ తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబు నాయుడు ఓలూరు సర్పంచ్ సురేష్ చౌదరి తిరుపతి పార్లమెంట్ పాలయకరి సంఘం అధ్యక్షులు వెంకట కృష?య్య జనసేన పార్టీ అధ్యక్షులు థామస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుమన్ పెరిందేశం బూత్ ఇంచార్జి,సత్యమూర్తి తిరుపతి పార్లమెంట్ యువత సెక్రటరీ, చందు, తెలుగు యువత హరి, బాబు, స్టాలిన్, గుణ, అఖిల్ దీపక్ అఖిల్ కేవిబి పురం మండలం నాయకులు కార్యకర్తలు ప్రజలు కూటమి నాయకులు మరియు కూటమి నాయకులు మండల సర్పంచులు ఇతర అనుబంధం కమిటీల సభ్యులు కార్యకర్తలు బూత్ ఇంచార్జీలు మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు

సుబ్రహ్మణ్య స్వామి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామంలో స్వయంభువుగా వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఆలయ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన రాబోయే 2026 నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గూడూరు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో తూగాలని ఆకాంక్షించారు. ఆలయ సంప్రదాయాలు మరింత బలోపేతం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన కేవీ భాస్కర్ నాయుడు

ముందస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, సత్యవేడు వైకాపా సమన్వయకర్త నూకతోటి రాజేష్‌ను వైయస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.వి.భాస్కర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తిరుపతి కి చేరుకుని ఈ సందర్భంగా ముందస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో పరస్పర శుభాకాంక్షల నేపథ్యంలో పార్టీ బలోపేతం దిశగా సమిష్టిగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయుడు తనయుడు ఏకే బేడు సర్పంచ్ కేబీ కిరణ్ కుమార్ పాల్గొనారు.

ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ

తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణీ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: నూతన సంవత్సరం సందర్భంగా ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, ఏ.ఎం.సి డైరెక్టర్ మల్లి శ్యామల, అల్లం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ అందుకోవడం ఆనందంగా ఉంది

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను రోజు ముందుగానే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అందిచడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు సావిత్రమ్మ అన్నారు. దివిటి విధి, శివాలయం వీధిలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్దన్, సచివాలయ సిబ్బంది పెన్షన్ అనదించారు.

ఒంటరి మహిళలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-వాకాడు: మండలపరిధిలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడు తున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వాలమేడు గ్రామానికి చెందిన సోలా ఆదిశేషమ్మ,స్రవతి సుజాత అనే ఇరువురు ఒంటరి మహిళలకు సంస్థ ప్రతినిధులు అరసి నరేష్ శర్మ, కందనూరు వెంకట విజయభాస్కర్ చేతుల మీదుగా ఫలసరుకులు, కూరగాయలు, వస్త్రములు, రొక్కం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంత బాబు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నటువంటి ఇరువురు ఒంటరి మహిళలకు విశ్రాంత ఉపాధ్యాయులు సంక్రాంతి పర్వదినాల్లో చిరు సాయాన్ని అందించారని ఈ సందర్భంగా దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే

పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు మరియు 22వ వార్డు కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు.. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీలో పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు ఆరేటమ్మ కాలనీ నందు పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు మరియు 22వ వార్డు కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు పెన్షన్లు అందించారు.

మండలంలో జనవరి 2 నుంచి ఈ పాస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం లో జనవరి 2 నుంచి రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూయజమానులకు రాజముద్రతో ఈ పట్టాదారుపాస్ పుస్తకాలు పంపిణీ చేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే జనవరి 2వ తేదీ మధనంజేరి, 3వతేదీ తొండగులి, 5వ తేదీ ఆంబాకం, 6వతేదీ పేరడం,7వ తేదీ సిరణంబుదురు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గుర్తించిన భూయజమానులకు వారి సాగుభూములు సంబంధించి రాజాముద్రతో కూడి ఉన్న ఈ పాసు పుస్తకాలను అందజేయనున్నారు.గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ఫోటోలతో పంపిణీ జరిగిన ఈ పాస్ పుస్తకాలను ప్రస్తుత ప్రభుత్వం వెనక్కి తీసుకొని రాజముద్ర తో ఉన్న ఈపాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు.అయితే ఈపాస్ పుస్తకాల్లో నమోదైన భూములకు సంబంధించి ఏదైనా తప్పిదాలు చోటు చేసుకుంటే వాటిని సవరించుకోవడానికి కూడా ప్రభుత్వ అవకాశం కల్పించింది. పైగా ప్రస్తుతం పంపిణీ చేయనున్న ఈ పాస్ పుస్తకాల్లో భూయజమానులకు ఎల్పీఎం సంఖ్యతో పాటు మ్యాపులు కూడా ఉంటుందని ఈ సందర్భంగా స్థానిక తహసిల్దారు రాజశేఖర్ వివరించారు.మిగిలిన రెవెన్యూ గ్రామాల్లో కూడా సర్వే పూర్తికాగానే ఈ పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు.

వరసిద్ధుని ఆలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, శ్రీ స్వామివారి దేవస్థాన మునకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ఐఎస్ఓ సర్టిఫికెట్ల ను దేవస్థానము నకు బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం చైర్మన్ సురేంద్ర బాబు అలియాస్ మణి నాయుడు, ఈ.వో పెంచల కిషోర్ హెస్ వైయం సంస్థ సీఈవో శివయ్య, ఆలయంలోని ధ్వజస్తంభం దగ్గర సర్టిఫికెట్లను అందజేశారు. ఆలయంలో ఆలయ మేనేజ్మెంట్ సిస్టం, క్వాలిటీస్లు, పరిశుభ్రత, ప్రసాదం తయారీ, అన్నదానం, పడితరం స్టోర్, నిర్వహణ తదితర వాటికి ఇవ్వడం జరిగింది. గుడ్ క్వాలిటీ క్యూ3 స్టార్ సర్టిఫికెట్లను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మొదటిసారిగా కాణిపాకం దేవస్థానం వారికి రావటం గర్వకారణం.నాణ్యత నిర్వహణ (ఐఎస్ఓ 9001), ఆహార భద్రత నిర్వహణ ఐఎస్ఓ 22000, మూడు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చల్ల కృష్ణవేణి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కర్లగట్ట విద్యార్థినికి రాష్ట్రస్థాయి పథకం

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం కర్లగట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రోహిణి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మూడవ స్థానంలో నిలిచి కాంశ పథకాన్ని సాధించింది. ఈ విద్యార్థిని రాష్ట్రస్థాయి జూడో క్రీడా పోటీలలో భాగంగా కర్నూలు జిల్లా లో జరిగినటువంటి పోటీలలో పాల్గొని ఈ పథకం సాధించడం జరిగినది. ఈ విద్యార్థిని క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటూ పథకాలను తేవడం తమకెంతో గౌరవంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయిని జ్యోతి, తదితర ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినికి పాఠశాల విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర

విద్యార్థి దశను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్సీ కంచర్ల

విశాలాంధ్ర-రామకుప్పం: జీవితాంతం ప్రశాంతంగా జీవించాలంటే విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుని వచ్చిన ప్రతి సదవకాశాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే తద్వారా జీవితాంతం ప్రశాంతంగా గడుపుకోవచ్చునని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు బుధవారం మండల పరిధిలోని బల్ల జడ్పీ హైస్కూల్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విలువల బడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థికి, పౌరులకు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విలువలబడి కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమానికి తల్లితండ్రులు సహకరించి తమ పిల్లలను సమాజంలో మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షులు, ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రామ్మూర్తి, మైనారిటీ మండల అధ్యక్షుడు ఆదిల్ బాషా, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ , చాంద్ బాషా మంజునాథ్ మరియు మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఏఎస్ఐ చక్రవర్తి పదవీ విరమణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో సేవలందించిన శ్రీకాళహస్తి వన్ టౌన్ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎన్. చక్రవర్తి బుధవారం పదవీ విరమణ చేశారు. 1987 జూన్ 13న పోలీస్ శాఖలో ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన,... తన 38 ఏళ్ల సుదీర్ఘ వృత్తి జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. తన సుదీర్ఘ కెరీర్‌లో చక్రవర్తి గారు ఎన్నో కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రజారక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన చొరవ, వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధత సహచర అధికారుల ప్రశంసలు అందుకున్నాయి. ఆయన నిష్కళంకమైన సేవలను గుర్తించిన శాఖా పరమైన ఉన్నతాధికారులు ఆయనను ఆదర్శవంతమైన అధికారిగా కొనియాడారు. పదవీ విరమణ సందర్భంగా శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు - భార్య ఎన్. సునీత, కుమార్తెలు కీర్తి ప్రియ, తేజశ్రీ, సౌమ్య, కుమారుడు జోషువా రాజు, అల్లుడు యశ్వంత్ కుమార్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని సహచర సిబ్బంది, ఆత్మీయులు ఆకాంక్షించారు.

టీడీపీ నాయకునికి పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ సీనియర్ నాయకుడు డిల్లీబాబు అనారోగ్యంతో చెన్నైలోని ఎరికింజేరి కేవీటీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ బుధవారం చెన్నైలోనిఆస్పత్రికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఎలాంటి సాయం కావాలన్న తానుముందుంటానని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.

నాదస్వర విద్వాంసునికి ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నాదస్వర విద్వాంసుడిగా సుదీర్ఘ కాలం సేవలందించిన కె.ముని రామయ్య పదవీ విరమణ సందర్భంగా బుధవారం దేవస్థాన పరిపాలనా భవనంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్, కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి కలిసి ముని రామయ్య దంపతులను శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి సేవలో నాదస్వర విద్వాంసుడి పాత్ర ఎంతో విశిష్టమైనదని... ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. అనంతరం వారికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొని ముని రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటివ్ అరకు కాఫీ ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో పరశు రామేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం ప్రారంభించారు. సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘ సభ్యురాలు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాఫీ కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించి, మహిళా సంఘ సభ్యులతో కలిసి కాఫీని రుచి చూశారు. దేవాలయానికి వచ్చే భక్తులు, యాత్రికులకు ఈ కాఫీ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు వివరించగా, గాయత్రి సంఘ సభ్యురాలు డి. శశికళకు సెర్ప్-డీఆర్డీఏ ద్వారా పీఎం ఈజీపి పథకం కింద రూ.9 లక్షల రుణం మంజూరై, అందులో రూ.5.90 లక్షలతో నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలో విలీనం

ప్రజలకు వేగవంతమైన పరిపాలన లక్ష్యం

ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా పేరు మార్పుకు ఉత్తర్వులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాల పునర్విభజనలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం రైల్వే కోడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం పరిపాలన మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ., ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సూచనలతో రైల్వే కోడూరును అన్నమయ్య జిల్లా నుంచి తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సుల ప్రకారమే ఈ నిర?యం తీసుకున్నారని తెలిపారు. ఈ మార్పుతో రైల్వే కోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలను జిల్లా కలెక్టర్‌తో చర్చించామని, రైల్వే కోడూరును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ., జిల్లాల పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు పూర్తిగా తిరుపతి జిల్లాలోకి వచ్చాయని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. నియోజకవర్గంలోని సుమారు 76 సచివాలయాలు సహా అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జిల్లా పేరును తిరుపతిగా మార్చాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పరిపాలనకు సంబంధించిన రికార్డులను సంబంధిత తిరుపతి జిల్లా అధికారులకు అప్పగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ, భూసంబంధిత, అటవీ, రహదారి తదితర సమస్యలపై శాసన సభ్యులతో చర్చించామని, వాటిని దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రేణుగుంట%--%కడప జాతీయ రహదారికి అటవీ అనుమతులు లభించాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ లక్ష్యం ప్రజలకు దగ్గరగా, వేగంగా పరిపాలన అందించడమేనని పేర్కొన్నారు. ఈ-ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పెండింగ్ ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లాల మార్పుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్‌డీఓ రామ్మోహన్, రైల్వే కోడూరు మండల అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో... వైభవంగా ద్వాదశి వేడుకలు

వైకుంఠ ద్వార దర్శనానికి భారీగా క్యూకట్టిన భక్తులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం భక్తులతో కిటకిటలాడగా ద్వాదశి రోజున కూడా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు భక్తులు తాకిడి తగ్గలేదు. ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులు నిలబడగా వీలైనంత త్వరగా దర్శనం కల్పించాలని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి సిబ్బందికి సూచించారు. ఆయనే దగ్గరుండి ఆలయంలోపల భక్తులు అందరికీ దర్శనం చేయించారు. భక్తులకు అర్చన, హారతులతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వైకుంఠ ద్వారంలో భక్తులు ఆలస్యం చేయడం వల్ల క్యూలైన్లు ముందుకు కదలకపోవడంతో వేగంగా నడవాలని భక్తులకు వాలంటీర్ల ద్వారా సూచనలు చేయించారు. ఆలయంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి ద్వాదశి పూజలను నిర్వహించారు. ఏకాదశి మరుసటి రోజున స్వామి వారికి నివేదించే దైనందిన పూజా కార్యక్రమాలను యథావిధిగా పూర్తి చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించి భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే చక్రతాళ్వార్కు అభిషేకం చేసి భక్తులకు ఆ నీటిని తీర్థంగా పంపిణీ చేశారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు ప్రవేశించారు. చిత్తూరు నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి కుటుంబ సమేతంగా తన అనుచరులతో కలసి స్వామిని దర్శించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి దర్శనం చేయించారు. అలాగే వైకుంఠ ద్వార ప్రవేశం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పలువురు రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం ఆలయంలో స్వామిని దర్శించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముగిసిన తరువాత ద్వాదశి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లను పుష్కరిణి వద్దకు తీసుకువెళ్లి చక్రతాళ్వార్లతో కలపి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజన సేవను నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్యన తిరుమంజనం సేవను కన్నుల పండువుగా నిర్వహించారు. ఆ తరువాత పుష్కరిణి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుంగదభరిత నీటిలో చక్రతాళ్వార్ను ముంచి పవిత్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలు పాల్గొన్నారు.నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని గురువారం వైకుంఠ ద్వారంను తెరచి వుంచుతున్నట్టు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి తెలిపారు. భక్తులు స్వామిని దర్శించి వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

నూతన సంవత్సర వేడుకలపై 'తడ' పోలీసుల నిఘా

విశాలాంధ్ర-తడ: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో తడ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్సై కొండపనాయుడు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే సమయంలో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వేడుకలపై కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మండల పరిధిలోని హోటళ్లు, మద్యం షాపులు, బార్లు మరియు ఇతర వ్యాపార సముదాయాలను నిర్దేశించిన సమయంలోగా మూసివేయాలనీ కోరారు. డిసెంబర్ 31 రాత్రి నుండి జనవరి 1 వరకు ముఖ్యమైన కూడళ్లలో ప్రత్యేక పోలీసు బృందాలతో పటిష్ట బందోబస్తు మరియు తనిఖీలు నిర్వహించబడతాయి. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు, లౌడ్ స్పీకర్ల ద్వారా శబ్ద కాలుష్యం కలిగించినా, అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రోడ్ల మీద కేక్ కటింగ్, డాన్సులు, పార్టీలు చేసుకోవడం, ఒకరిపై ఒకరు రంగులు పూసుకోవడం మరియు టపాకాయలు కాల్చడం వంటి పనులు పూర్తిగా నిషేధమనీ, బైక్ రేసింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయనీ తెలియజేశారు. ప్రైవేట్ ప్రదేశాలలో నిర్వహించే కార్యక్రమాలకు పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనసరని గా తీసుకోవాలని అన్నారు.నూతన సంవత్సరం అనేది ప్రతి కుటుంబానికి సంతోషాన్ని ఇచ్చే పండుగలా ఉండాలి కానీ, ఒక చిన్న తొందరపాటు వల్ల అది విషాదంగా మారకూడదు. యువత ఆవేశంలో చట్టవ్యతిరేక పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దనీ ,మీ విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, శాంతియుతంగా వేడుకలు జరుపుకుని పోలీసులకు సహకరించాలి" అని ఎస్సై కొండపనాయుడు కోరారు.

పెన్షన్ దారులకు ముందస్తు పండుగ ఎన్టీఆర్ భరోసా పెన్షన్

టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: ఆంగ్ల నూతన సంవత్సరంలో పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నగరి ఎం.ఎల్.ఏ గాలి భానుప్రకాష్ ఆదేశాలతో చిత్తూరు పార్లమెంట్, నగరి నియోజకవర్గం, పుత్తూరు మున్సిపాలిటీ, మొదటి వార్డులో కె.టి పురం, పాతపల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను చిత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి పంపిణీ చేశారు.పింఛను పంపిణీ అనంతరం మునిసిపల్ కమిషనర్ తో కలిసి వార్డు పరిధిలోని గ్రామం లో పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకొంటూ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకుని, టాయిలెట్లు శుభ్రతను పరిశీలించారు. అదే విధంగా డ్రైనేజీ సమస్యపై తక్షణమే కాలవలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ ను చల్లి శుభ్రతను పాటించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి సచివాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, రామస్వామి రెడ్డి, మదన్, మురగేష్ రెడ్డి శివలింగం, అయ్యప్ప, మహేష్, నారాయణ, శశికుమార్, రవి, అర్జున్, ఆనంద్, కుమార్,మారిముత్తు, బొబ్బిలి, సంపత్రెడ్డి, రామరాజు, శేఖర్, విజయ, గణేష్, గోవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నేతలు

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి నియోజకవర్గం పరిధిలోని పుత్తూరు మండలం, పుత్తూరు పట్టణం 16వ వార్డులో బుధవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పుత్తూరు టౌన్ అధ్యక్షులు జగదీశ్వర్ రాజు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కటికం నాగార్జున, జనసేన పుత్తూరు టౌన్ జనరల్ సెక్రటరీ చైతన్య సాగర్, జనసేన పుత్తూరు టౌన్ సెక్రటరీ మోనిష్ రాయల్ పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు.

ఎర్రచందనం దుంగలు మరియు వాహనంతో సహా ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాలమేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ కు డిసెంబర్ 30వ తేదీ రాత్రి నాగయ్యగారిపల్లి సమీప అటవీ ప్రాంతం నుండి కారులో తమిళనాడుకు ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు, రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు మరియు స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, తిరుపతి-పీలేరు రోడ్డు మార్గంలో నాగయ్య గారి పల్లి సమీపము గల టేకు ప్లాటు వద్ద కాపు కాయుచుండగా డిసెంబర్ 31వ తేదీ ఉదయం 04.00 గంటలకు ఒక అనుమానిత కారు రాగా ఆ కారు నందు కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వెంటనే అప్రమత్తమై వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన రమేష్ సురుతైయన్(35), గోవిందరాజ్ వెళ్ళయన్(37) లను భాకరాపేట అటవీ సిబ్బంది చుట్టుముట్టి పట్టుకొనగా మిగిలిన ముద్దాయిలు పారిపోయారు. మరియు ఒక కారును, 09 (280 కిలోలు) ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కారు మరియు 09 ఎర్రచందనం దుంగలు విలువ. రూ.13 లక్షలు మతింపు వేయడమయిందని పారిపోయిన ముద్దాయి కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి అని అటవీ అధికారులు తెలిపారు.

వ్యక్తి అరెస్ట్, ఇద్దరు పరార్

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ఆర్ కే యం పురం సమీపంలో చుక్కల దుప్పి మాంసాన్ని తీసుకెళ్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కార్వేటినగరం ఫారెస్ట్ అధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. కార్వేటినగరం అటవీ శాఖ అధికారి వివరాల మేరకు దిగువ గెరిగా దొన నకు చెందిన జి.శీను అనే వ్యక్తి కేజీ చుక్కల దుప్పి మాంసాన్ని తీసుకెళ్లేటప్పుడు ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. దిగువ గెరిగా దోన కు చెందిన రమేష్, హేమ సాయి అనే ఇద్దరు పరారి లో ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అటవి జంతువులు వేటాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా తిమ్మరాయ స్వామి రథోత్సవం



విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం తిమ్మరాజు పల్లి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ తిమ్మరాయ స్వామి రథోత్సవం కన్నుల పండుగ జరిగినది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిమ్మరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవం పై ఉంచి ఊరేగించారు. స్వామివారి రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామికి ముడుపులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి నాడు జరిగేటటువంటి ఈ ఉత్సవాలకు నియోజకవర్గము నుండి అనేకమంది భక్తులు పాల్గొనడం తెలిసిన విషయమే.

సి.రామాపురంలో ఎన్టీఆర్ బరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం సి. రామాపురం గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు (మురళీ మోహన్) ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిణి తేజ, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గంలో టీడీపిలో పార్టీ పనులను సక్రమంగా చేస్తూ పార్టీకి అండగా ఉండే నాయకులను ప్రోత్సహించే విధంగా ఉత్తమ కార్యకర్త అవార్డును సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు బిరుదు ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్.తిరుమలై రెడ్డి, శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జయచంద్రన్ నాయుడు, సురేష్ బాబు నాయుడు, ఉత్తమ కార్యకర్తగా ఎన్నికైన నాయకులు సురేష్ నాయుడు, లక్ష్మీపతి రాజు, వెంకటేష్, మణి, సుధా, అనంతరం వారందరూ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా తిరుపతి జిల్లా టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్‌కి మరియు జిల్లా అధికార ప్రతినిధి గాదిరాజు లక్ష్మీపతి రాజుని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల కళ్లలో వెలుగులే ముఖ్యమంత్రి లక్ష్యం: గంజి మాధవయ్య

విశాలాంధ్ర-పుత్తూరు: పేదల కళ్ళల్లో వెలుగులు చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రతినెల 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛన్లు ఒకరోజు ముందుగానే ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచన మేరకు బుధవారం రామకృష్ణాపురం పంచాయతీలోని గొల్లపల్లి గ్రామంలో ఆయన పెన్షన్‌ల పంపిణీలో పాల్గొని పేదలకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట గజపతి, హరిప్రసాద్, వరప్రసాద్, జగ్గయ్య రాయల్, బాబు రాయల్, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు

జనవరి 2 నుండి కొత్త పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-తడ: తడ మండలంలోని రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ శరత్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తడ మండలంలోని వెలగలవాగు, తోపుకండ్రిగ, పల్లిపాలెం, గొల్లలమొలువు, తడకండ్రిగ మరియు బి.వి.పాలెం గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందనీ జనవరి 2 శుక్రవారం నుండి జనవరి 9 వరకు ఆయా గ్రామాల్లో పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందనీ తెలియజేశారు. సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామంలోని భూమి కలిగిన రైతులకు ఈ కొత్త పాసుపుస్తకాలను అందజేస్తారని రైతులు తమ వద్ద ఉన్న పాత పట్టాదార్ పాసుపుస్తకాలను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారికి అందజేసి, కొత్త పాసుపుస్తకాలను తీసుకోవాలని తాసిల్దార్ సూచించారు.

నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆంధ్ర, తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం నందు జరుగు నిత్యాన్నదానమునకు కోటపోలూరు గ్రామవాస్తవ్యులు శ్రీ మెలకంటి చంద్రజిత్ యాదవ్ దంపతులు, సహాయ కమిషనరు కార్యనిర్వహణాధికారి బి.ప్రసన్నలక్ష్మీకి రూ.50,000/-లు నగదును విరాళముగా అందజేయుట జరిగినది. వీరితోపాటు ప్రముఖ వ్యాపారవేత్త రాము, లక్ష్మణులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
సబ్-ఎడిటర్స్ కావలెను
తిరుపతి ఎడిషన్ ఆఫీసులో పనిచేయుటకు సబ్-ఎడిటర్స్ కావలెను.
తెలుగు భాషపై పట్టు, వార్తలు, సామాజిక, రాజకీయ అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
విద్యార్హతలు
డిగ్రీ పాసైయుండి తెలుగు టైపింగ్, ఫొటో షాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీలు పెట్టగలిగి ఉండాలి.
గమనిక: అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్
అడ్రస్: విశాలాంధ్ర ఎడిషన్ కార్యాలయం, డోర్ నెం.9-91/5, ఐంబరష్ణ గృహాలు ఎదురుగా దామినేడు, తిరుపతి రూరల్. సెల్: 9490952129